వరంగల్ వాయిస్
Evening Daily
www.warangalvoice.net
వరంగల్ | సంపుటి : 03 | సంచిక : 58 | గురువారం | 24 ఆగస్టు 2023 | పేజీలు : 10 | వెల రూ. 5



## మృత్యుం 'జయం'

అనుభవమే పెట్టుబడిగా అన్ని రంగాల్లో రాణింపు

వ్యాపారులను ఏకతాటిపైకి తేవడంలో సక్సెస్

మానవతావాది,సేవాతత్పరుడు రామిని మృత్యుంజయ లింగం

వివరాలు 6, 7 పేజీలలో..



# 'పల్లా' వద్దు.. శీనన్నే ముద్దు!

వివరాలు 2లో..

ప్రగతిభవన్ నేతలను పక్కన పెట్టాలి..

ప్రజల మధ్య ఉండే వారికి పట్టం కట్టాలి

జనగామ జిల్లా ప్రజల మనోగతం

టికెట్ కోసం బీఆర్ఎస్‌లో పోటాపోటీ

'చే'జారకుండా చూడాలని మంత్రి కేటీఆర్ కు సూచన

పల్లా వద్దు.. శీనన్నే ముద్దు అంటున్నారు జనగామ నియోజకవర్గ ఓటర్లు. ప్రజల మధ్యే ఉంటూ స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే వారికే పట్టం కడుతామంటూ బాహాటంగా ప్రకటిస్తున్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి గత మూడేళ్లుగా జనగామ నియోజకవర్గ ప్రజల తలలో నాలుకలా వ్యవహరిస్తున్నారని, ఆయనను కాదని వేరే వారికి టికెట్ కేటాయిస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదంటున్నారు. కుట్రలు, కుతంత్రాలతో పార్టీ టికెట్ పొందేందుకు పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను వారు ఎండగడుతున్నారు. అయితే ప్రగతి భవన్ కేంద్రంగా చక్రం తిప్పుతూ ఫొటోలకు ఫోజులిచ్చేవారిని ప్రజలు క్షమించబోరంటూ పల్లా నుద్దేశించి ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి చేసిన వ్యాఖ్యలను ప్రజలు ఉటంకిస్తున్నారు. దీంతో ప్రజల్లో పలుకుబడి ఉన్న నేతకే టికెట్ కేటాయించాలని, ఈజీగా గెలిచే స్థానం 'చే'జారకుండా చూడాలంటూ స్థానిక బీఆర్ ఎస్ నేతలు మంత్రి కేటీఆర్ కు సూచిస్తున్నారు.

- వరంగల్ వాయిస్, ప్రతినిధి



## చంద్రయాన్ సక్సెస్‌లో రామగుండం యువకుడు

ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతం కావడంలో పెద్దపల్లి జిల్లా రామగుండంనకు చెందిన సీనియర్ శాస్త్రవేత్త కేవీఎల్ కార్తీక్ కృషి ఉంది. ఎన్టీపీసీ టౌన్‌షిప్‌నకు చెందిన కార్తీక్ పదోతరగతి వరకు చిన్మయి విద్యాలయం, విజయవాడలో ఇంటర్, హైదరాబాద్‌లో బీటెక్, బెంగుళూరులో ఎంటెక్ పూర్తి చేశారు. ఏడేండ్ల క్రితం ఇస్రోలో శాస్త్రవేత్తగా నియమితులయ్యారు. కాగా కార్తీక్ తల్లిదండ్రులు కేవీఎల్ సత్యప్రసాద్, రమాదేవి సచ్‌దేవ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్సీలో తెలుగు ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారు. వీరికి ఇద్దరు సంతానం కాగా పెద్ద కుమారుడు కార్తీక్ దేశ ఖ్యాతిని పెంపొందించే ఇస్రోలో శాస్త్రవేత్తగా రాణిస్తున్నాడు.

- వరంగల్ వాయిస్, కాటారం



9లో

## బీఆర్ఎస్ బీజేపీ బాహాబాహీ

ఒకరిపై ఒకరు రాళ్లు, కర్రలతో దాడి

ఉద్రిక్తంగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

రావు పద్మతోపాటు పలువురికి గాయాలు

పలువురు నేతల అరెస్ట్



10లో

## కవులు, కళాకారులకు ప్రముఖ స్థానం

ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

కుడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్‌తో కలిసి జైన్ టెంపుల్, సరిగమ పార్కు పరిశీలన

# 'పల్లా' వద్దు.. శీనన్నే ముద్దు!

**ప్రగతిభవన్ నేతలను పక్కన పెట్టాలి..**

**ప్రజల మధ్య ఉండే వారికి పట్టం కట్టాలి**

**జనగామ జిల్లా ప్రజల మనోగతం**

**టికెట్ కోసం బీఆర్ఎస్‌లో పోటాపోటీ**

**'చే'జారకుండా చూడాలని మంత్రి కేటీఆర్‌కు సూచన**





**వరంగల్ వాయిస్, ప్రతినిధి :** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని జనగామ శాసనసభ స్థానం ఎవరికి దక్కుతుందోనన్న అంశం చర్చనీయాంశంగా మారింది. బీఆర్ఎస్ నుంచి జనగామ స్థానానికి టికెట్లు ఆశిస్తున్న వారిలోనూ ఉత్కంఠ నెలకొంది. సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిపై భూ కబ్జా ఆరోపణలు రావడం.. ఆయనపై ప్రజల్లో కొంత వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రంగ ప్రవేశం చేశారు. జనగామ నియోజకవర్గ రాజకీయాల్లో తన అనుచరులు కొంత హల్ చల్ చేశారు. అయితే, పల్లా కే టిక్కెట్ కేటాయించే అవకాశం ఉందని ప్రచారం జరగడంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి అనుచరులు పల్లా వద్దు అంటూ బహిరంగంగా సమావేశాలు నిర్వహించడంతో పాటు రోడ్డెక్కి గో బ్యాక్ అంటూ ఆందోళనలు చేశారు. ప్రతిగా పల్లా అనుచరులు సైతం సమావేశాలు నిర్వహించడంతో పాటు ముత్తిరెడ్డికి టిక్కెట్ ఇవ్వొద్దంటూ ఏకగ్రీవ తీర్మానాలు చేసి గులాబీ బాస్ సీఎం కేసీఆర్ కు పంపించారు. ఇరువురు రోడ్డెక్కడంతో బీఆర్ఎస్ పరువు బజారున పడింది. ఈ నేపథ్యంలో పార్టీ నష్ట నివారణ చర్యలకు పూనుకుంది. ఇందులో భాగంగానే అందరివాడు, వివాద రహితుడిగా గుర్తింపు తెచ్చుకున్న ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి పేరు తెరపైకి వచ్చింది.

## కార్పొరేట్ సంస్థల అధినేత..

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు, యూనివర్సిటీ అధిపతిగా ఉన్నారు. సీఎం కేసీఆర్ కు ముఖ్య అనుచరుడు. పార్టీకి సంబంధించిన ఆర్థిక వ్యవహారాలు చక్కపెడుతుంటారు. పార్టీలో పట్టు.. ఆధిపత్యం కోసం జనగామ సీటుపై కన్నేశారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మూడేళ్లుగా జనగామ నియోజకవర్గ ప్రజాప్రతినిధులతో మమేకమవుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుతున్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు పెండింగ్ వేతనాలు ఇప్పించారు. అభివృద్ధికి సంబంధించిన నిధుల విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి కేటీఆర్ కు విధేయుడిగా పార్టీ నేతలతో కలుపుకుని పోయే నేతగా ఉన్న పోచంపల్లికి టికెట్ వస్తుందని భావిస్తున్న ఆయన అనుచరులకు తాజా పరిణామాలు మింగుడు పడటం లేదు.

## సర్వేలకనుగుణంగానే అధినేత నిర్ణయం..

పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ జనగామ నియోజకవర్గంలో అన్ని కోణాల్లో సర్వే చేయించారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డిపై స్థానికంగా కొంత వ్యతిరేకత ఉందని రిపోర్టు రావడంతో టికెట్ విషయం పెండింగ్ లో పెట్టారు. ఈ నేపథ్యంలోనే కొద్ది రోజులు వాయిదా వేయడంతో ఎమ్మెల్యే ముత్తిరెడ్డి తన అనుచరులతో అధినేతను ప్రసన్నం చేసుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కుటుంబ సభ్యులతో సహా కలిశారు. తనకు మరోసారి జనగామ టికెట్ ఇవ్వాలని మొరపెట్టుకున్నారు. మరోవైపు పోచంపల్లి సైతం తన ప్రయత్నాలు ముమ్మరం చేసి టికెట్ సాధనే ధ్యేయంగా ముందుకెళ్తున్నారు.

## పల్లాకు అవకాశమిస్తే పార్టీకి నష్టమే..

పల్లా రాజేశ్వర్ రెడ్డికి పార్టీ టికెట్ ఇస్తే బీఆర్ఎస్ కు ఓటమి ఖాయమని క్యాడర్ అభిప్రాయపడుతోంది. ఇన్నాళ్లు పార్టీని అంటిపెట్టుకుని ఉన్న నేతలను సమన్వయం చేస్తూ అభివృద్ధి పనులకు నిధుల విడుదలలో తనవంతు సాయం అందిస్తున్న పోచంపల్లిని కాదంటే పార్టీకి నష్టమేనని పలువురు నేతలంటున్నారు. కార్పొరేట్ సంస్థల అధిపతి పల్లాకు అవకాశమిస్తే కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలువనున్న కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి లాభిస్తుందని వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ వాస్తవాలు పరిశీలించాలని, సర్వే రిపోర్టులు అధ్యయనం చేయాలని సూచిస్తున్నారు. తాజా పరిస్థితిని అన్ని కోణాల్లో విశ్లేషించుకుని పోచంపల్లికి టికెట్ ఇస్తేనే పార్టీకి లాభిస్తుందని, విజయం సునాయసం అవుతుందంటున్నారు. లేకుంటే 'చే'జేతులా బీఆర్ఎస్ ఓటమి తప్పదని చెబుతున్నారు. ముత్తిరెడ్డి, పల్లా మధ్య ఆధిపత్య పోరును నివారించి, బీఆర్ఎస్ కు హ్యాట్రిక్ విజయం చేకూర్చాలంటే పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డే సరైన అభ్యర్థి అని అధినేత కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు సూచిస్తున్నారు.

# గుడిసెల కూల్చివేతపై ఆగ్రహం

**పోచం మైదాన్ సెంటర్‌లో రాస్తారోకో**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** ఎంహెచ్ నగర్-2 గుడిసెలను అర్ధరాత్రి నుంచి కూల్చి వేయడాన్ని నిరసిస్తూ సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పోచం మైదాన్ సెంటర్ లో పెద్ద ఎత్తున రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో రెండు సంవత్సరాల క్రితం భూ పోరాటాల ఆధ్వర్యంలో నిరుపేదల చేత దేశాయిపేట శివారు ప్రభుత్వ భూమిలో 1600 కుటుంబాలు గుడిసెలు వేసుకొని నివాసముంటున్నారన్నారు. వారిపై నిర్దాక్షిణ్యంగా పోలీసులు జేసీపీలు, డోజర్లతో దాడులు నిర్వహించి గుడిసెలను నేలమట్టం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. వందల మంది పోలీసులు గుడిసెల చుట్టూ మోహరించి భయభ్రాంతులకు గురి చేశారని ఆరోపించారు. అక్రమంగా అరెస్టు చేసిన సీపీఎం పార్టీ నాయకులు ఎండి బషీర్, జన్ను సురేష్, కల్పన, సుమన్ ఇతర నాయకులను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ రాస్తారోకో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నళిగంటి రత్నమాల, సింగారపు బాబు, ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎం.సాగర్, ఆరూరి కుమార్, యాదగిరి, స్థానిక నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తీజ్ పండుగ ఉత్సవాల్లో 'దొంతి'



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో గురువారం జరిగిన తీజ్ పండుగ వేడుకల్లో ముఖ్యఅతిథిగా నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ రవీందర్ రావు, పాలయి శ్రీనివాస్, గోపాల్ నాయక్, బాణోత్ లక్ష్మణ్ నాయక్, ఓర్సు తిరుపతి, వేముల సాంబయ్య గౌడ్, నన్నెబొయిన రమేష్ యాదవ్,తూటి పావని రమేష్, పులిశెరు రాజేందర్, బాణోత్ వీరన్న నాయక్, రూపిక శ్రావణ్ కుమార్, తుమ్మల పెల్లి సందీప్, పురుషోత్తం సురేష్, నాయకులు బాధవత్ వీరు నాయక్, భూక్య సురేశ్, లావుడ్యా వెంకన్న, పెద్దమ్మల రాజేందర్, భూక్య రవి, బాలు, స్వామి, చందర్, ముత్యం భద్రయ్య, బీమా, జోరు వీరయ్య, భిక్షపతి, హంస భద్రయ్య, ఫూల్ సింగ్, చిలుక రామక్క, మైనార్టీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి షేక్ కయాజ్ తేజవత్ శివ, సంతోష్, ఒంటరి అశోక్, స్వామి, వెంకటేష్, నవీన్, బాధవథ్ సురేష్, కిషోర్, ప్రశాంత్, కట్టస్వామి, తూటి సారయ్య, సేవ్య నాయక్, బోనగిరి రాజు, గణేష్, వీరు, భద్రు, లావుడ్యా రమేష్, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి కేరాఫ్ వరంగల్ తూర్పు..

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



**వరంగల్ వాయిస్, కరీమాబాద్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 33వ డివిజన్ ను గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. అభివృద్ధి, శంకుస్థాపన పనుల్లో భాగంగా శాంతినగర్, సాకరాశికుంట, పోచమ్మ దేవాలయాన్ని దర్శించుకుని పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. పోచమ్మ దేవాలయ సమీపంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ ఆధ్వర్యంలో రూ.2.60కోట్ల నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ..డివిజన్ల వారిగా పెద్దఎత్తున నిధులు కేటాయించి నియోజకవర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేస్తున్నామని ప్రకటించారు. 33వ డివిజన్ ను మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధిలో ముందుంచామన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ 33వ డివిజన్ అధ్యక్షుడు మిరిపెల్లి వినయ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్, డివిజన్ అధ్యక్షులు వినయ్, వడ్డే కోటేశ్వర్, రాముల భిక్షపతి, పాశికంటి రాజు, సురేష్, రాజు గడ్డం, వనం శ్యామ్, సతీష్, కట్కూరి రాజేష్, చరణ్, యూత్ అధ్యక్షులు ధర్మేంద్ర, వీరన్న, సింగిలికారి శ్రీను, సతీష్, బత్తుల రమేష్, పొన్నాల శ్రవణ్, కుమార్, వంగరి రమేష్, ప్రతాప్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



శివనగర్ ప్రజల రుణం తీర్చుకుంటా...

శివనగర్ అభివృద్ధికి పెద్ద పీట వేస్తామని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వందన స్కూల్ సమీపంలో కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి ఆధ్వర్యంలో సీఎంఏ నిధుల నుంచి రూ.2.83కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపన చేశారు.

## ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు..

వరంగల్ తూర్పు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్నపునేని నరేందర్ ని రెండో సారి ప్రకటించిన సందర్భంగా శివనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ కుడా చేర్మెన్ మర్రి యాదవ రెడ్డి గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సెప్టెంబర్ 4న వల్మిడి సీతారాముల దేవాలయం పునఃప్రారంభం



**వరంగల్ వాయిస్, దేవరుప్పుల :** సెప్టెంబర్ 4న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా వల్మిడి సీతారాముల దేవాలయం పునః ప్రారంభోత్సవం కానుంది. ఈ నేపథ్యంలో గ్రామగ్రామాన ప్రచార రథంతో గ్రామాలలో తిప్పుతున్నారు. ఈ కార్యక్రమానికి రావాలని ఇంటి ఇంటికి కుంకుమ బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్నారు. ఇందులో భాగంగా దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామంలో గురువారం ప్రచార రథం చేరుకోగా రామాలయం గుడి వద్ద రథానికి పూజలు చేసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ మహోన్నతమైన కార్యక్రమానికి దయాకర్ రావు ఇప్పటికే మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్ని గ్రామాల ప్రజలను తమ కుటుంబ సమేతంగా రాముల వారి గుడి రావాలని కోరారు. ఈ నేపథ్యంలో గొల్లపల్లి గ్రామంలోని అన్ని వాడలో ప్రచార రథం తిరుగగా ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, సర్పంచ్ కోనేటి సుభాషిణి నర్సయ్య, ఎంపీటీసీ మమ్మద్ జాకీర్ హుస్సేన్, మాజీ మండల అధ్యక్షుడు బస్వా మల్లేష్, మండల కార్మిక శాఖ అధ్యక్షుడు తీగల పరుశురాములు, ఆకవరం వృకోధర్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ కారుపోతుల భిక్షపతి, గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి బట్ట సైదులు, జక్కి నర్సయ్య, ఎలా సోమ సుందర్, బట్ట నూకల యాదగిరి, బట్ట యాదయ్య, దేవుడు యాదగిరి, గజ్జి వసంత, ఆకవరం ప్రేమలత, తీగల యాదలక్ష్మి, దూదిమేట్ల అనూష, తీగల భారతమ్మ, జక్కి కొమురమ్మ, బట్ట ప్రేమలత, తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ జెండా ఎగరడం ఖాయం



**వరంగల్ వాయిస్, పరకాల :** నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు వెళు తామని బీఆర్ఎస్ నాయకులు, ఒకటో వార్డు కౌన్సిలర్ మడికొండ సంపత్, పట్టణ అధ్యక్షుడు మడికొండ శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థిగా సీఎం కేసీఆర్ పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి టికెట్ కేటాయించడంతో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మడికొండ బ్రదర్స్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ముఖంలో అనందం, ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని, పరకాల నియోకవర్గ స్థాయిలో పసిపాప నుంచి పండు ముసలి వరకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత మన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దే అని అన్నారు. రాబోయే ఎన్నికలలో కేసీఆర్ రుణం తీర్చుకోవాలని, అభివృద్ధి ప్రదాత చల్లా ధర్మరెడ్డిని, బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు గులాబీ శ్రేణులంతా కృషి చేయాలని మడికొండ బ్రదర్స్ పిలుపునిచ్చారు.

# సాయిబాబా మందిరంలో చీఫ్ విప్ వినయ్ భాస్కర్ పూజలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థిగా టిక్కెట్టు ధ్రువీకరణ అయిన తర్వాత దాస్యం వినయ్ భాస్కర్ మొదటిసారిగా గురువారం బాబా మందిరానికి విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో ధర్మకర్తలు నిమ్మల శ్రీనివాస్ పూజారు కిషోర్ శర్మ, మణిశర్మలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహింపచేసి బాబా శేష వస్త్రంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ బార్ కౌన్సిల్ అధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి, మందిర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

## కలెక్టర్ కె. శశాంక



**వరంగల్ వాయిస్, గార్ల :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శశాంక గురువారం సందర్శించారు. హాస్పిటల్ లో వసతులను పరిశీలిస్తూ పోస్ట్ మార్టం గదిని, డైట్ షెడ్ , 108 వాహనం వచ్చేందుకు సీసీ రోడ్డు పనులు చేపట్టాలన్నారు. హాస్పిటల్ పనితీరు మెరుగు పరచేందుకు యంత్రాంగం సమిష్టిగా కృషిచేయాలన్నారు. ఓపీ పెంచి, గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బయో మెడికల్ వృథాను గ్రామ పంచాయతీ చెత్తలో కలపరాదన్నారు. డాక్టర్లు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. హాస్పిటల్ ముందు భాగంలో వాహన రాకపోకలకు మార్పులు చేపట్టాలన్నారు. రోగులను పలకరించారు. వైద్యం అందే తీరును ఆడిగితెలుసుకున్నారు. రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది భోజన సదుపాయాలు కల్పిస్తున్నారా లేదా ఆడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు సీతంపేట నర్సరీని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మొక్కలను వినియోగించని తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే నిర్వహణ చేస్తున్న వ్యక్తిని పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా జనరల్ హాస్పిటల్ పర్యవేక్షకులు వెంకట రాములు, గార్ల డాక్టర్ రమేష్, టీఎస్ఎంఐడీసీ డీఈ శ్రీనివాస్, తహసీల్దార్ స్వాతి బిందు, ఎంపీడీఓ రవీందర్, గార్ల సర్పంచ్ బన్సీ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం




**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ఇంటింటి సర్వే కార్యక్రమంలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి స్థానిక ప్రజా ప్రతినిధులతో కలసి ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ఏర్పడిన తరువాత దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలను పార్టీలకతీతంగా అర్హత కలిగిన పేద ప్రజలకు అందిస్తున్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న తెలంగాణ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం శాయంపేట మండల కేంద్రానికి చెందిన రూ. 2,99,400 విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, రూ. 5,05,580 విలువ గల కల్యాణలక్ష్మి చెక్కులను సంబంధిత కుటుంబ సభ్యులకు అందించారు. శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన సిరిపురం కొమురమ్మ అనారోగ్యంతో చికిత్స పొందగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు రూ. 1,00,000 నేరుగా అందించారు. అనంతరం నిరుద్యోగ యువతకు జీఎంఆర్ఎం ట్రస్ట్ ద్వారా అందిస్తున్న లైసెన్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచ్ కందగట్ల రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ నందం, ఎంపీటీసీ బాసని చంద్రప్రకాష్, ఉప సర్పంచ్ సుమన్, మండల నాయకులు మారేపల్లి మోహన్, మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాథలకు దుప్పట్ల పంపిణీ




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జస్ట్ ఫర్ లివింగ్ సొసైటీ ఆధ్వర్యంలో గార్ల మండల కేంద్రంలోని బాలభవన్ అనాథ పిల్లలకు ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు గండి సీతారాం ఆయన సతీమణి గీత దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ తన స్వార్థం ఆలోచించుకుంటు మనుషులు మనుషులనే మోసాలు చేస్తున్న రోజుల్లో పరులకు సహాయం చేయాలన్న గొప్ప లక్ష్యంతో జస్ట్ ఫర్ లీవింగ్ అనే సంస్థను ఏర్పాటు చేసుకుని 8సంవత్సరాలుగా పేదలకు, అనాథలకు, వృద్ధులకు సేవలు అందిస్తున్న ఆ సంస్థ వ్యవస్థాపకుడు సీతారాం గీతలను ఆయన అభినందించారు. సంస్థ ఉద్దేశాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థాయికి ఎదిగి వారు తనవంతు సేవలందించాలని కోరారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీరా బన్సీలాల్ పాల్గొని మాట్లాడుతూ ప్రజసేవకు అంకితమైన గండి సీతారాం దంపతులు ఆదర్శనీయులన్నారు. అనంతరం ముఖ్య అతిథులకు, పాఠశాల యాజమాన్యానికి సీతారాం దంపతులు శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ బుడాన్, సహాయ కార్యదర్శి రావూరి ప్రశాంత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి శ్రీనివాస్, శేరిపురం మాజీ సర్పంచ్ జిగట వెంకన్న, ఖమ్మం సీనియర్ జర్నలిస్ట్ మణికుమార్, పాఠశాల అధ్యాపకులు సిబ్బంది పక్కి దిలీప్, కిరణ్ కుమార్, శేఖర్, శ్రావణి, కవిత పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో సంపూర్ణ బంద్



**వరంగల్ వాయిస్, పరకాల :** బీజేపీ నాయకుల శాంతియుత ర్యాలీపై బుధవారం బీఆర్ఎస్ నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ బీజేపీ నాయకులు పరకాల బంద్ కు పిలుపునివ్వడంతో గురువారం పరకాల వాణిజ్య, వ్యాపార సంస్థలు , విద్యాసంస్థలు , ప్రజలు సంపూర్ణ మద్దతు తెలిపారు. సంపూర్ణ మద్దతును పర్యవేక్షిస్తున్న పరకాల కాంటెస్టెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డిని పోలీసులు మరోమారు అరెస్టు చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ గుండాల దాడికి నిరసనగా పరకాల పట్టణ ప్రజలు బీజేపీ బంద్ కు సహకరించిన వాణిజ్య, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా పరకాల నియోజకవర్గంలో బంద్ లో పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ బంధు కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కాచం గురుప్రసాద్, గుజ్జ సత్యనారాయణ రావు, భద్రాద్రి కొత్తగూడెం అసెంబ్లీ ప్రభారి దేవునూరి మేఘనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పీ జయంతిలాల్, కొండి జితేందర్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, వీసం రమణారెడ్డి, బెజ్జంకి పూర్ణా చారి, నడికూడ అధ్యక్షుడు గోగుల రాజిరెడ్డి, రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్, పరకాల పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, గీసుకొండ మండల అధ్యక్షుడు జాన్ విక్రమ్, పట్టణ ప్రధాన కార్యదర్శి గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంఘ పురుషోత్తం, నాగలి రంజిత్, పాలకుర్తి తిరుపతి, మాజీ మున్సిపల్ చైర్మన్ మార్త రాజభద్రయ్య, సీనియర్ నాయకులు వెంకటస్వామి, మాజీ సర్పంచ్ సిరంగి సతీష్ కుమార్, వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగురు శ్రీనివాస్, సంఘం ప్రధాన కార్యదర్శి వీరయ్య, భూక్య వెంకన్న, బీజేవైఎం నాయకులు సుధీర్, కట్టగాని శ్రీకాంత్, దయ్యాల దేవరాజు, బలభద్ర రాజు, మంద రామేశ్వర్, కాసగాని సాయి, మెంతుల సురేష్, ఎంజాల శివకుమార్, సర్వాపూర్ ఉప సర్పంచ్ దండు సురేష్, కాగితాల సాయి పాల్గొన్నారు.

# ఏఎన్ఎంల క్రమబద్ధీకరణపై మాట తప్పిన కేసీఆర్

## జీవో 2ను తక్షణమే రద్దు చేయాలి
## సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి
## వరంగల్ కలెక్టరేట్ ఎదుట ఏఎన్ఎంల ధర్నా




**వరంగల్ వాయిస్, వరంగల్ :** ఏఎన్ఎంల క్రమబద్ధీకరణపై ముఖ్యమంత్రి కేసీఆర్ మాట తప్పారని, రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగులే ఉండరని చెప్పి ఇరవై ఏండ్లుగా ఉద్యోగం చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను మోసం చేశారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలు గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో హనుమకొండ ఏకశిలా పార్కు నుంచి వరంగల్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం జీవో 2 ప్రతులను వారు దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు తక్కళ్లపల్లి శ్రీనివాస రావు సెకండ్ ఏఎన్ఎంల సమ్మెకు మద్దతు తెలియజేసిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని చెప్పిన కేసీఆర్ అధికారంలోకి వచ్చిన తొమ్మిదేళ్ల కాలంలో కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను పట్టించుకోలేదని అన్నారు. గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న సెకండ్ ఏఎన్ఎంలను రాత పరీక్షతో సంబంధం లేకుండా బేషరతుగా క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 2ను తక్షణమే రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షుడు జి.మునీశ్వరుడు, అధ్యక్షుడు కందిక చెన్నకేశవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, నాయకులు దండు లక్ష్మణ్, గుండె బద్రి, గోవర్ధనా చారి, దామెర క్రిష్ణ, ఎండీ.యాకోబు, జన్ను రవి, ఏఎన్ఎంల యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుజాత, రజిత, విక్టోరియా, సుమలత, శ్యామల, సులోచన, చంద్రకళ, సరిత, ప్రసన్న, దేవయాని, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్‌కు గండ్ర జ్యోతి పరామర్శ



**వరంగల్ వాయిస్, శాయంపేట :** మండలంలోని పత్తిపాక గ్రామ ఉప సర్పంచ్ తుడుం సరోజన గత కొద్ది రోజుల నుంచి ఊపిరితిత్తుల సమస్యతో హనుమకొండ అజరా హాస్పటల్ లో చికిత్స పొందుతుండగా గురువారం వారిని వరంగల్ జడ్పీ చైర్ పర్సన్ భూపాలపల్లి జిల్లా పార్టీ అధ్యక్షురాలు గండ్రజ్యోతి పరామర్శించారు. వారి వెంట పత్తిపాక గ్రామ శాఖ అధ్యక్షుడు పసుల ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# సమాలోచనలో సీఎన్ రెడ్డి



**వరంగల్ వాయిస్, కాటారం:** మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున టికెట్ ఆశించి రాకపోవడంతో కాటారం పీఏసీఎస్ చైర్మన్, రాష్ట్ర బీఆర్ఎస్ నేత చల్ల నారాయణ రెడ్డి సమాలోచన చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం కాటారం మండల కేంద్రంలోని ఆయన స్వగృహంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు తాము నీ వెంటే ఉంటామని పూర్తి మద్దతు ప్రకటించినట్లు సీఎన్ రెడ్డి వెల్లడించారు. కాగా ఇల్లు అలకగానే పండుగ కాదని, టికెట్ల కేటాయింపు జరిగినప్పటికీ తనకు రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇవ్వనున్నట్లు అధిష్టాన వర్గం నుంచి సంకేతాలు ఉన్నాయని కార్యకర్తలకు సీఎన్ రెడ్డి భరోసా కల్పించారు. మరో పక్క మంథని శాసనసభ నియోజకవర్గం నుంచి టికెట్ ప్రకటించడంతో మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ తన రాజకీయ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.

# విద్యారంగ సమస్యలపై పోరాడదాం

## ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు




**వరంగల్ వాయిస్, తొర్రూరు :** దేశంలో, రాష్ట్రంలో ఉన్న విద్యారంగ సమస్యలపై సమరశీల పోరాటాలు ఎస్ఎఫ్ఐ సంఘం నిర్వహిస్తుందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పట్ల మధు అన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరిగిన ఎస్ఎఫ్ఐ తొర్రూరు మండల 2వ మహసభకు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూ ఈ దేశంలో మతోన్మాద శక్తులు విద్యను కాషాయీకరణ చేయడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. దానిలో భాగంగానే ఈ దేశంలో జాతీయ విద్యా విధానాన్ని ప్రవేశ పెడుతున్నారని తెలిపారు. జాతీయ నూతన విద్యావిధానం అమలు జరిపితే ఈ దేశంలో ప్రభుత్వం చేతులలో ఉన్న విద్య కార్పొరేట్ల చేతులలోకి వెళ్తుందన్నారు. ప్రభుత్వం యూనివర్సిటీల మనుగడకు పెను ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రంలో విద్యా రంగ సమస్యల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యారని అన్నారు. రాష్ట్రంలో కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్రంలో కేజీ టు పీజీ ఉచిత విద్య అటక ఎక్కిందని విమర్శించారు. తొర్రూరు మండలంలో పాఠశాలలకు సరైన భవనాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొర్రూరు మండల కేంద్రంలో కాలేజీ హస్టళ్లకు సొంత భవనాలు లేవని మండిపడ్డారు. తక్షణమే ప్రభుత్వం జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అమీర్, నాయకులు ప్రవీణ్, అఖిల్, యాకన్న, అనిల్, ఈశ్వర్, వినయ్, మహేష్, వనజ, మహేశ్వరి, అఖిల పాల్గొన్నారు.

# చిన్న వడ్డేపల్లి చెరువులో గుడిసెలు తొలగింపు



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద ఎఫ్ టీఎల్ నిర్మించిన గుడిసెలను రెవెన్యూ, పోలీస్, మున్సిపాలిటీ సిబ్బంది తీసివేశారు. అర్ధరాత్రి నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పోలీసు శాఖ బందోబస్తు ఏర్పాటు చేసి తొలగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ఆర్డిఓ వరంగల్ తాసిల్దార్ ఇక్బాల్ మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ జలపతి రెడ్డి పోలీసు శాఖ నుంచి ఏసీపీ, పలువురు సీఐలు, వారి సిబ్బంది, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థికి ఎమ్మెల్యే అరూరి చేయూత



**వరంగల్ వాయిస్, వర్ధన్నపేట :** మున్సిపాలిటీ డీసీ తండాకు చెందిన అంగోత్ వసంత్ కుమార్ కుమార్తె అంగోత్ అంజలి అలహాబాద్ లోని నిట్ లో సీటు సాధించింది. అయితే కళాశాల ఫీజు చెల్లించేందుకు తగిన ఆర్థిక స్తోమత లేక ఇబ్బంది పడుతున్న విషయం అరూరి గట్టుమల్లు మెమోరియల్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ దృష్టికి రావడంతో ఆయన వెంటనే స్పందించారు. అరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా కళాశాల ఫీజు నిమిత్తం రూ.31 వేల ఆర్థిక సహాయాన్ని అంజలికి స్వయంగా వారి ఇంటికి వెళ్లి అందజేశారు.

# అభివృద్ధికి నోచుకోని నార్లపూర్



**వరంగల్ వాయిస్, నడికూడ :** బంగారు తెలంగాణ అయిందని సంకలు గుద్దుకునే తెలంగాణ ప్రభుత్వంపై పరకాల పట్టణానికి 10కిలోమీటర్ల దూరంలో ఉన్నా నార్లపూర్ అభివృద్ధికి నోచుకోలేదని ధర్మ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పూరెళ్ళ రమేష్ నిప్పులు చెరిగారు. పరకాల నియోజకవర్గంలో పూరెళ్ళ రమేష్ పాదయాత్రలో భాగంగా నాలుగో రోజు నార్లాపూర్ గ్రామానికి చేరుకుని ఇంటింటి ప్రచారం చేసి గ్రామంలో మాట్లాడుతూ ఎటూ చూసిన సమస్యలతో ఊరు నిండి పోయిందని అన్నారు. దళితుల కాలనీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు పంట పొలాల్లోకి వెళ్లి పంట అంతా నాశనం అయి రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్ రూమ్ లు లేవు, దళిత బంధు లేదు, మొత్తానికి గ్రామాన్ని నష్టాల బాటలో నడిపిస్తున్న అసమర్థ, సవట దద్దమ్మ ఎమ్మెల్యే చల్లా ధర్మా రెడ్డిని రాబోయే ఎన్నికల్లో ఓడించి రాజకీయ సమాధి చేసి ధర్మ సమాజ్ పార్టీని గెలిపించాలని ప్రజలను కోరారు. నార్లపూర్ లో ప్రారంభమైన పాదయాత్ర చర్లపల్లి, చౌటుపర్తి, ముస్తాలపల్లి మీదుగా నడికూడ మండల కేంద్రానికి విజయవంతంగా చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రాజు పూలమాల, జిల్లా నాయకులు గోల్కొండ రాజేష్, నియోజకవర్గ నాయకులు కోడెపాక ప్రతాప్, అభిలాష్, బోల్లె శ్యామ్, తిరుపతి, రాజు, విష్ణు, రాహుల్, అమరేందర్, చుక్క శ్యామ్ పాల్గొన్నారు.

# బాధ్యతతో ఆదర్శవంతంగా ఎదగాలి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఆశాజ్యోతి మండల సమైక్య కర్దూరి హైమ అధ్యక్షతన మ్యాక్స్ యాక్ట్ నిబంధన వలిపై గ్రామ సంఘం ప్రతినిధులకు వివోఏలకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ దయాకర్ హాజరై సభ్యుల, సంఘాల నాయకత్వ మార్పిడి మొదలగు అంశాలపై విధులు బాధ్యతలను వివరించారు. సమైక్య ఆర్థిక సామాజిక సంక్షేమ కార్యక్రమాలలో పురోభివృద్ధిని సాధిస్తుందని, మరింత మార్గదర్శకంగా, ఆదర్శవంతంగా సమైక్య, సభ్యులు ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు మేనేజర్ సుజాత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పూర్తి చేసిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ స్కాలర్ షిప్ తో పాటు ఉద్యోగ కల్పనకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా, వివిధ రకాల ఉపాధి అవకాశాలను ప్రాజెక్టు ద్వారా అందిస్తున్నామని, లబ్ధిదారు ఎంపికలో క్రియాశీలకమైన పాత్రను గ్రామ సంఘాలు వివోఏలు పోషించాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంలు ముక్కెర ఈశ్వర్, ఎర్రబెల్లి వేణుగోపాల్, సీసీలు కట్టయ్య, మంజుల, వెంకటేశ్వర్లు, సుజాత, సమైక్య ప్రతినిధులు లక్ష్మి, సాల్కి, సుజాత, సరోజ, ఎంఎస్ఏ రజిత, ఉమ, సీఏలు అస్మా మంజుల, సుధా, శ్యామ్, శరత్ పాల్గొన్నారు.

# విద్యారంగాన్ని విస్మరించిన బీఆర్ఎస్




## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి ప్రణీత్ గౌడ్ అధ్యక్షతన జిల్లా కేంద్రం భీమారంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, విద్యారంగ సమస్యలను పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా ఉన్న కాకతీయ యూనివర్సిటీ పట్ల కేసీఆర్ కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, ఏ ఒక్కనాడు కూడా సీఎం కేసీఆర్ కేయూకి వచ్చిన సందర్శించి విద్యార్థులు సమస్యలు అడిగి తెలుసుకున్న దాఖలాలు లేవన్నారు. కేసీఆర్ కు ధైర్యం ఉంటే కేయూకు వచ్చి ఓట్లు అడిగే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. గత 9ఏళ్ల కేసీఆర్ పాలనలో విద్యార్థుల సంక్షేమానికి చేసింది ఏమీ లేదని మండిపడ్డారు. ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా విస్మరిస్తూ రోజు రోజుకు ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తుందని, గత 9 సంవత్సరాలుగా విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత 3 సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న రూ. 5,350 కోట్ల ఉపకార వేతనాలను విడుదల చేయక పోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కొన్ని కళాశాలల యాజమాన్యాలు అప్పుల బాధతో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగం రోజు రోజుకు కుంటుపడిపోతుందని, అద్దె భవనాల్లో ఉంటున్న, శిథిలావస్థకు చేరిన సంక్షేమ హాస్టళ్లకు నూతన భవనాలు నిర్మించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి రాబోయే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే ఎన్నికల్లో కచ్చితంగా ఓడిస్తామని ఆయన హెచ్చరించారు. హనుమకొండ జిల్లా కేంద్రంలో సంక్షేమ హాస్టల్లో శిథిలావస్థలో ఉన్నాయని 10సంవత్సరాల పరిపాలనలో ప్రజా ప్రతినిధులు ఒక్కసారి హాస్టళ్లను సందర్శించిన పాపాన పోలేదని, మేధావులకు నిలువైన కాకతీయ యూనివర్సిటీ భూములను జిల్లా కేంద్రంలో ఉన్న ప్రజాప్రతినిధులు కబ్జా పెట్టి ఖతం చేస్తుంటే మళ్లీ వారికి ఈ ఎన్నికలలో టికెట్లు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శించారు. విద్యారంగాన్ని విస్మరించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని, దాని కోసం భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల ప్రసన్నకుమార్, భాష బోయిన సంతోష్ జిల్లా ఉపాధ్యక్షులు ఊటుకూరు ప్రణీత్ గౌడ్, వేల్పుల చరణ్ యాదవ్, తంగళ్ళపల్లి రఘు, కేతరి ఉపేందర్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, హసన్ పర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు కె.కుమార్, భాను, ఎలకదుర్తి మండల అధ్యక్ష, కార్యదర్శులు రాజు గౌడ్, పూర్ణచందర్, ఖాజీపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు హరీష్, రవికుమార్, శాయంపేట మండల అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కుశాల్, పవన్, రాము నాయక్, పున్నమి చందర్ లతో పాటు జిల్లావ్యాప్తంగా 150మంది ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలి

## టీఎస్‌యుటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** ప్రభుత్వ పెన్షన్ విధానాన్ని రద్దు చేస్తూ నేషనల్ పెన్షన్ స్కీమ్ అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ 1ని పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ పాఠశాల స్థాయిలో మధ్యాహ్న భోజన సమయంలో నిరసన ప్రదర్శనలు చేపట్టాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి కోరారు. ఉపాధ్యాయ సంఘం టీఎస్ యూటీఎఫ్ సభ్యత నమోదు కార్యక్రమంలో మండలంలోని ప్రభుత్వ, మోడల్, కస్తూర్బా పాఠశాలలో పర్యటించి పలువురు టీచర్లకు సంఘం సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయంగా సీయం కేసీఆర్ తను ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఇదిగో ప్రమోషన్లు అదిగో బదిలీలంటూ మాటలతో మభ్యపెడుతున్నారన్నారు. విద్యారంగా ఉపాధ్యాయ సమస్యలు పట్ల తీవ్ర నిర్లక్ష్య ధోరణి అవలంబించడం వల్ల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులు లేకపోవడం వలన నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ఈ విషయంపై ఎన్నిసార్లు వాణి వినిపించినా, ఆందోళన చేసిన సమస్యల పరిష్కారంలో మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న రీతిలో ఉందన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్య ధోరణిని నిరసిస్తూ ఉపాధ్యాయుల ప్రమోషన్లు బదిలీలు దసరా సెలవుల్లో చేపట్టి డీఏ, పీఆర్సీ బకాయిలను వెంటనే చెల్లించి, పే కమిషన్ వేసి ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు వెంటనే రెగ్యులర్ పే స్కేల్ ఇవ్వాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలంటే ఐక్య ఉద్యమాలే మార్గమన్నారు. సెప్టెంబర్ 4న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో నిరాహార దీక్షలు, సెప్టెంబర్ 11 నుంచి హైదరాబాదులో నిరంతర నిరాదీక్షలకు పూనుకుందామని, ఈ పోరాట కార్యక్రమాల్లో జిల్లా ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి నామ వెంకటేశ్వర్లు, జిల్లా ఆడిట్ కన్వీనర్ వివేక్, మండలాధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ప్రధాన కార్యదర్శి శివప్రసాద్, సీనియర్ నాయకులు కాసు మారెడ్డి, సోమనబోయిన శ్రీనివాస్, అమీనా, దేవేందర్, శకుంతల, రాజ్యలక్ష్మి, సీతారాములు, రేణుక, రాములు, లక్ష్మీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మించాలి

**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మించాలని భారత యాదవ సమితి జిల్లా అధ్యక్షుడు ఎల్లవుల హరికృష్ణ ఓ ప్రకటనలో కోరారు. బుధవారం స్థానిక గోల్లబజార్ లోని 12వ వార్డుకు విచ్చేసిన ఎమ్మెల్యేను ఈ విషయంపై వినతి పత్రం అందచేస్తే తీసివేసే ధోరణిలో మాట్లాడారని అన్నారు. అక్కడ ఉన్న యాదవ కౌన్సిలర్లు, యాదవ సంఘం నాయకులు, కో ఆప్షన్ సభ్యులు పట్టించుకోకపోవటం విస్మయానికి గురి చేసిందన్నారు. డోర్నకల్ పట్టణంలో దాదాపు 2వేల మంది యాదవులు ఉన్నారని, ఈ విషయాన్ని గ్రహించి తమకు కమ్యూనిటీ హాల్ మంజూరు చేసి నిర్మించాలని డిమాండ్ చేశారు.

# ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా




**వరంగల్ వాయిస్‌బీ హనుమకొండ :** తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్(సీఐటీయూ) ఆధ్వర్యంలో గురువారం ఆశా యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి.ఉప్పలయ్య మాట్లాడుతూ ఆశాల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, పారితోషకం పేరుతో ఆశాలను శ్రమ దోపిడీకి గురిచేస్తూ కనీస వేతనం ఇవ్వడం లేదన్నారు. ఆశాలకు ఉద్యోగ భద్రత లేదని, తక్షణమే ప్రభుత్వం స్పందించి ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంత వరకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాలలో పట్టణాలలో ప్రతి 1000మంది జనాభాకు ఒక ఆశా వర్కర్ ను నియమించాలని ఈ సందర్భంగా ఉప్పలయ్య డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కల్పన రాజేశ్వరి మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో నిరుపేదలకు వైద్య సదుపాయాలు, ప్రభుత్వ పథకాలు అందించడంలో, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు వైద్యం అందించడంలో ముందున్నామని తెలిపారు. కానీ ప్రభుత్వం మమ్మల్ని గుర్తించడం లేదని, ప్రభుత్వం స్పందించి మాకు ఫిక్స్ వేతనం నిర్ణయించి చెల్లించాలని, రూ.25 లక్షల ప్రమాద బీమా సౌకర్య కల్పించాలని, అవసరమైన 35 రిజిస్టర్ లు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని, పెండింగ్ లెప్రసీ, ఎండీఏ, ట్రైనింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి,కరోనా సమయంలో రిస్క్ అలవెన్స్ లు రూ.19 వేలు చెల్లించాలని, అర్హులైన ఆశాలను ఏఎన్ఎంలుగా ప్రమోట్ చేయాలని, ప్రసూతి సెలవులతో కూడిన వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ శ్రీవాణి, రమ, ఎలీషా, డి సుమలత, లీల, ఈ శోభ, సంధ్య, సునంద, కే పద్మ, సుకన్య, యాకూబీ, నవమణి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రయాన్ -3 శాస్త్రవేత్తల విజయం




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** సీకేఎం కళాశాల తరపున ఇస్రో శాస్త్రవేత్తలకు అధ్యాపక బృందం, విద్యార్థులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ జి శశిధర్ రావు మాట్లాడుతూ చంద్రయాన్ –3 ప్రాజెక్ట్ రూపకల్పనలో ఎన్నో బృందాలు రాత్రింబవళ్లు కష్టపడ్డాయని, సుమారు 1000మంది ఇంజినీర్లు, శాస్త్రవేత్తలు అలాగే ప్రత్యేకంగా ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ అందరూ కలిసి మన భారతదేశం ప్రపంచ దేశాల కల్లా గొప్పదని నిరూపిస్తూ ఈ చంద్రయాన్ 3 మిషన్ కోసం అవిశ్రాంత కృషి చేశారని కొనియాడారు. ఈ విజయంలో దోహదపడిన మన భరతమాత ముద్దు బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి, లైబ్రేరియన్ అనిల్, మోహన్, కెప్టెన్ డాక్టర్ పి సతీష్ కుమార్, గోపి, సునీల్, శ్రీనివాస్, రమేష్ ఎన్సీసీ క్యాడేట్స్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

# గీత కార్మిక భవన నిర్మాణానికి శంకుస్థాపన



**వరంగల్ వాయిస్, వరంగల్ :** నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలో గురువారం గీత పారిశ్రామిక సంఘంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం ఆవరణలో వరంగల్ తూర్పు శాసన సభ్యుడు నన్నపనేని నరేందర్ తన సొంత నిధుల నుంచి రూ.10లక్షల నిధులు కమిటీ భవన నిర్మాణానికి మంజూరు చేయడంతో పాటు గురువారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. రంగశాయిపేట గీతా కార్మికులు ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ, పీఏసీఎస్ చైర్మన్ కేడల జనార్ధన్, కల్లు గీత సొసైటీ చైర్మన్ మండ వెంకన్న గౌడ్, డివిజన్ ప్రెసిడెంట్ కర్ర కుమార్, గీత కార్మిక సంఘం పెద్దలు విలాసాగరం భాస్కర్, పాలకుర్తి శ్రీనివాస్, విలాసారం సుధాకర్, పాలకుర్తి సుమన్, గౌడ కుల సభ్యులు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

- **అనుభవమే పెట్టుబడిగా అన్ని రంగాల్లో రాణింపు**
- **వ్యాపారులను ఏక తాటిపైకి తేవడంలో సక్సెస్**
- **మానవతావాది, సేవాతత్పరుడు రామిని మృత్యుంజయ లింగం**



- గడ్డం కేశవమూర్తి



### పదవులకు వన్నె..

రామిని మృత్యుంజయ లింగం ఏ పదవిలో ఉన్నా దానికి వన్నె తెచ్చేలా మసులుకున్నారు. పనిలో నిమగ్నమై తన పై ఉంచిన నమ్మకాన్ని మరింతగా ఇనుమడించేలా చేసుకోవడమే ఆయనలో ఉన్న ప్రత్యేక. అందుకే ఆయన చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీకి తొమ్మిది సార్లు అధ్యక్షుడిగా, రెండు పర్యాయాలు ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగి దానికి ఎంతో కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారు.






- ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూషన్లకు కూడా ఆయన అన్ని రకాల సేవలు అందించారు. పలు హోదాల్లో ఉండి ఉత్తమ బోధన జరిగేలా చర్యలు తీసుకున్నారు. దేశభవిష్యత్ పిల్లల చేతిలోనే ఉందనే విషయాన్ని గమనించిన ఆయన స్వాతంత్ర్యం రావడానికి ముందే బీకాం విద్యను అభ్యసించిన అనుభవం ఉండడంతో విద్యార్థులకు ఉత్తమ బోధన అందేలా చూశారు.
- వరంగల్ నగరంలో ప్రముఖంగా వెలుగొందిన పలు విద్యాసంస్థల్లో పని చేసి ఆ పదవులకు వన్నెతెచ్చారు. అందులో ముఖ్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్, రోటరీ క్లబ్ సహకారంతో చాంబర్ ఆఫ్ కామర్స్ పర్యవేక్షణలో నెహ్రూ మెమోరియల్ పాఠశాల ఏర్పాటుకు కృషి చేశారు. ఆంధ్ర బాలిక ఉన్నత పాఠశాల ఏర్పాటులో ఆయన సభ్యుడిగా ముందుండి నడిచారు. చందాకాంతయ్య మెమోరియల్ కళాశాలకు వైస్ ప్రెసిడెంట్ గా, ఆంధ్ర విద్యాభి వర్ధిని కళాశాలకు ప్రెసిడెంట్ గా కొనసాగారు. లాల్ బహదూర్ కళాశాల పాలక మండలి సభ్యుడిగా సేవలందించారు. కాకతీయ యూనివర్సిటీ సెనెట్ మెంబర్ గా, సిండికేట్ సభ్యుడిగా ఆయన తనదైన మార్కును చూపించారు.
- వరంగల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీకి చైర్మన్ గా నాలుగు సార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన రికార్డు రామిని మృత్యుంజయ లింగం పేరిట ఉందంటే ఆయన పనితీరు ఎంత పకడ్బందీగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. అంత పెద్ద మార్కెటింగ్ వ్యవస్థకు ఆయన చేసిన సేవలు నేటికి ఆదర్శంగా నిలిచేలా వ్యవహరించారు.

# మృత్యుం 'జయం'

**96వ జయంతి**

**మంచీచెడులు తెలియని 'మనీ'కాదు శాసించేది.., మానవత్వం ఉన్న మంచి మనస్సు మాత్రమే శాశ్వతంగా నిలుస్తుందనేదే రామిని మృత్యుంజయ లింగం ఫిలాసఫీ. స్వతహాగా ఉన్నత వ్యాపార కుటుంబంలో జన్మించినా, లావాదేవీల్లో అట్టడుగు స్థాయి చేదు గురుతులూ చవిచూసిన అనుభవం ఆయన సొంతం. డబ్బు మనిషిని ఆడించడం కాదు.., మనిషే డబ్బుతో పనులు చేయాలనే ధోరణి ఆయనది. అందుకే ఓ వైపు వ్యాపార వాణిజ్యంతో తలమునకలైపోయినా, మరోవైపు తన సేవా గుణాన్ని, దాతృత్వాన్ని ప్రదర్శిస్తూ అందరివాడయ్యాడు. సంఘం అంటేనే యూనిటీ అనేది ఆయన నమ్మిన సిద్ధాంతం. అందుకే గట్టుకొక్కరు పుట్టకొక్కరుగా ఉన్న అన్ని రంగాల్లోని వ్యాపారులను ఒక్కతాటిపైకి తేవడానికి ఆలోచన చేసిన మహోన్నతుడు.**



### వర్తక సంఘం పుట్టకకు మూల కారకుడు..

రైతులు, వ్యాపారులకు మధ్య అనుసంధానంగా వ్యవహరించాల్సిన ఓ సంస్థ ఉండాలని తలంచిన ఆయన అనుకున్నదే తడవుగా కార్యరూపానికి ఉపక్రమించారు. మరికొందరు పెద్దలతో కలిసి తెలంగాణకు విముక్తం కలిగిన పక్షం రోజుల్లోనే వరంగల్ వర్తక సంఘం స్థాపనకు పావులు కదిపి 1948 సెప్టెంబర్ 28న వర్తకసంఘం పురుడుపోసుకోవడంలో క్రియాశీలక పాత్ర పోషించారు. సమష్టి తనంతోనే సమాజంలో మనుగడ సాధ్యమని, ఎవరికి వారుగా కొనసాగితే ఉనికికే ముప్పు వాటిల్లే ప్రమాదముందని ఇటు వ్యాపారులకు, అటు వ్యవసాయదారులకు తెలియజెప్పుతూ వర్తకసంఘం అవసరాన్ని తెలియజేసేలా ప్రణాళిక రచించారు. మొదటి కార్యవర్గంలో కొండూరు రామలింగం ప్రెసిడెంట్ గా, కొమురవెల్లి లింగన్న సెక్రటరీగా వ్యవహరిస్తే రామిని మృత్యుంజయ లింగం జాయింట్ సెక్రటరీగా కొనసాగారు. ఈ క్రమంలోనే 1951లో వర్తక సంఘానికి ప్రభుత్వ గుర్తింపు తేవడంలో కృతకృత్యులయ్యారు. మొదటి సారిగా ఏర్పడిన కార్యవర్గంలో కొండూరు బుచ్చిరాజలింగం అధ్యక్షుడిగా ఎన్నికకాగా, రామిని మృత్యుంజయ లింగం ప్రధాన కార్యదర్శిగా సేవలందించారు.

### సగాని పైగా పదవుల్లోనే..

రామిని మృత్యుంజయ లింగం జీవించింది ఏడు పదుల వయస్సే అయినా.. అందులో సుమారు నలభై ఏళ్లు పలు పదవుల్లోనే కొనసాగారు. చదువుకునే రోజులు తప్ప తన దైనందిన కార్యాలన్నీ ఇతరుల కోసమే అన్నట్టుగా గడిపారు. ఏ పనిలో ఉన్నా, ఏ పదవిలో కొనసాగినా తను నమ్మిన సిద్ధాంతాలు, చదివిన చదువుకు సార్థకం దక్కేలా మెలిగారు.


స్వాతంత్ర్యం రాకముందే బీకాం ఉన్నత విద్యను అభ్యసించిన ఆయన తోటి స్నేహితులు కలెక్టర్లు, ఇతరత్రా ఉన్నత ఉద్యోగాల్లో సెటిల్ అవుతున్నా, జన్మనిచ్చిన వారికిచ్చిన మాటకోసం వ్యాపార రంగాన్నే అట్టిపెట్టుకుని ఉన్నారు.

### ప్రజలతో మమేకం..

వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ వ్యవస్థాపక సభ్యుడిగా రామిని మృత్యుంజయ లింగం సేవలందించారు. అలాగే 1962లో రామిని మృత్యుంజయ లింగం వరంగల్ మున్సిపాలిటీకి కౌన్సిలర్ గా ఎన్నికై ప్రత్యక్షంగా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కూడా పొందారు. ప్రజావసరాలు తీర్చడానికి తనవంతుంగా ప్రణాళిక రచించి ప్రజలతో మమేకమయ్యారు.

### అన్ని తానై..

రామిని మృత్యుంజయలింగం కుటుంబం మొదటి నుంచి బాగా పేరు పలుకుబడి ఉన్నదే. రజాకార్ల రాజ్యం కొనసాగిన సమయంలో అంతా విజయవాడ, ఇతరత్రా ఆంధ్రా ప్రాంతాలకు వలస వెళ్లిపోయి, ఆ తర్వాత తిరిగి వచ్చారు. హనుమకొండ జిల్లా కొత్తపల్లిలో వీరికి వ్యవసాయ భూములు ఉండేవి. సుమారు వందకు పైగా గుమస్తాలు పనిలో ఉండేవారు. అడ్తి, రైస్, ఆయిల్ మిల్లులు నడపించేవారు. వ్యాపారమైనా, వ్యవసాయమైనా తన మార్కు పనులతో ప్రత్యేకతను చాటుకునే వారు. కేవలం పని వరకే పరిమితం కాకుండా అన్నీ తానై వ్యవహారాలు నెరిపేవాడు. చాంబర్ లో కూడా ఏ సమయంలోనైనా తన అవసరం ఉందంటే క్షణాల్లో వాలిపోయే "ఆపద్బాంధవుడి"గా పేరు గడించారు.



## ఇలవేల్పుగా ఫణికర రామలింగేశ్వర స్వామి..



కొండపర్తి దగ్గరలోని వెంకటాపూర్ గ్రామం వారి స్వస్థలం. ఒకానొక సందర్భంలో రామిని మృత్యుంజయ లింగం ముత్తాత రామిని మల్లయ్యకు దేవుడు కలలో కనిపించి ఫణికర రామలింగేశ్వర ఆలయ విషయమై చెప్పినట్టుగా కుటుంబీకులు పేర్కొంటున్నారు. అప్పటి నుంచి ఫణికర రామలింగేశ్వర స్వామికి రామిని వంశస్తులకు తరతరాల ఇలవేల్పుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికీ మృత్యుంజయ లింగం కుమారుడు రామిని విజయ్ కుమార్ ఆలయ విశిష్టతను కాపాడుతూ, ప్రత్యేక పూజాకార్యక్రమాల జరిగేలా ఏర్పాట్లు చూస్తున్నారు.



### ఆటల్లోనూ మేటే..

మృత్యుంజయ లింగంకు కేవలం వ్యాపార లావాదేవీలు, వ్యవసాయ పనుల్లో నిమగ్నమవడమే కాదు ఆటవిడుపుగా కూడా గడపడం మహా సరదాయే. అందుకే ఆయన బ్యాడ్మింటన్ ఆటకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చేవారు. కె.పిచ్చయ్య, కృష్ణమూర్తి, గోపికిషన్ లాహోటి వంటి వారితో ఆటల్లో పాల్గొనేవారు. చెస్, క్యారమ్స్ వంటివి కూడా ఆడడానికి ఉత్సాహం చూపేవారు.




### ఆర్యవైశ్య సంఘానికి ఇతోధికంగా..

వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘానికి మృత్యుంజయ లింగం ఇతోధికంగా సహాయసహకారాలు అందించారు. వ్యవస్థాపక కమిటీలో ఆయన కూడా ఒకరు. అలాగే ఆయన వరంగల్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు విధులు నిర్వర్తించారు. దానితో పాటు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా కూడా సేవలందించారు. అదీకాకుండా లయన్స్ క్లబ్ వరంగల్ ఫౌండర్ చార్టర్ మెంబర్ గా మృత్యుంజయ లింగం సేవలు ఎనలేనివి.

### రాజీలేని తనం ఆయన సొంతం..

ఏ విషయమైనా ముక్కు సూటిగా, నిర్మొహమాటంగా ప్రకటించడంలో రామిని మృత్యుంజయ లింగానికి ప్రత్యేక బాణి, ఉన్నది ఉన్నట్టు చెప్పే ఆయన భావ ప్రకటనలో వెనక్కి తగ్గిన దాఖలాలు లేవని చెప్పొచ్చు. తను చెప్పాలనుకున్నది, ఎదుటోళ్ల నుంచి రాబట్టుకోవాలనుకున్నది దాని కోసం ఏ మాత్రం మొహమాటపడే వాడు కాదు. అందుకే ఆయన 1955లో ఫజల్ అలీ కమిషన్ (ఎస్ ఆర్ సీ.. రాష్ట్రాల పునర్విభజన కమిటీ) ను కలిశారు. ప్రత్యేక రాష్ట్ర కాంక్ష అవసరం ఎంతటితో కమిటీకి తెలిసేలా తనవంతుగా వినతిపత్రం అందజేశారు.

అలాగే 1987లో అప్పటి రీజినల్ ఇంజినీరింగ్ కళాశాల (ఆర్ఈసీ) లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నిర్వహించిన నెహ్రూ ప్లానింగ్ ఇన్ ఇండియా అనే జాతీయస్థాయి సెమినార్ లో మృత్యుంజయ లింగం చేసిన పేపర్ ప్రజెంటేషన్ అందరి మన్ననలు పొందింది. ఈ సందర్భంగా యావత్ సభికులు, విద్యార్థులు, అన్ని వర్గాల వారు ఆయన పనితనాన్ని మెచ్చుకున్నారు.

### పత్రిక రంగంలోనూ అనుభవమే..

ఒకవ్యక్తి ఒకే పనిలో కొనసాగడం సాధారణం, అదే వ్యక్తి లెక్కకు మిక్కిలి వ్యవహారాల్లో అనుభవం ఉండటం అసాధారణం. అందుకు మంచి ఉదహరణే రామిని మృత్యుంజయ లింగం. ఆయన కేవలం వ్యాపార వాణిజ్యంలోనే కాకుండా వ్యవసాయం, విద్యాభివృద్ధికి పాటుపడడం, రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించడం, ప్రత్యేక రాష్ట్ర కాంక్ష ఉద్యమంలో కూడా తనవంతుగా రిప్రజెంటేషన్ ఇవ్వడమే కాకుండా పత్రికా రంగంలోనూ తన మార్కును చూపారు. ఆయన ఆ రోజుల్లోనే ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ ప్రెస్ న్యూస్ మ్యాగజైన్లకు డిస్ట్రిబ్యూటర్ గా వ్యవహరించి తను చేపట్టని రంగం లేదని నిరూపించుకున్నారు.

### బయోడేటా

**పేరు :** రామిని మృత్యుంజయ లింగం
**తల్లిదండ్రులు :** రామిని చండికాంబ-రాజమౌళి
**పుట్టిన తేది :** 25-08-1927
**జన్మస్థలం :** వరంగల్
**చదువు :** ఎఫ్ఎ వరకు వరంగల్.. (ఎఫ్ఎ ఇప్పటి ఇంటర్మీడియట్ తో సమానం)
**విద్యార్హతలు :** బీకాం, (1947) ఆంధ్రయూనివర్సిటీ (ఇక్కడ ఉర్దూ మీడియం కావడంతో ఏయూకు వెళ్లారు)
**వివాహం :** 1944
**సతీమణి :** అన్నపూర్ణ
**సంతానం :** (కుమారుడు) రామిని విజయకుమార్, ఐదుగురు కుమార్తెలు
**షష్టిపూర్తి :** 25-8-1988
**స్వర్గస్తులైంది :** 21-11-1997



### పెద్దలకు గౌరవం పెంచేలా విజయ్ కుమార్ సేవలు..

మృత్యుంజయలింగం కుమారుడు రామిని విజయ్ కుమార్ కూడా చాంబర్ ఆఫ్ కామర్స్ లో తనవంతు పాత్ర పోషించారు. తండ్రి పర్యవేక్షణలో చాంబర్ కు ఆయన కూడా పలు బాధ్యతలు నిర్వర్తించారు. అందులో భాగంగా 1987–95 మధ్య కాలంలో నాలుగు సార్లు విజయ్ కుమార్ చాంబర్ ఆఫ్ కామర్స్ కు ట్రెజరర్ గా సేవలందించారు. అలాగే లయన్స్ క్లబ్ కు ట్రెజరర్ గా, వాసవి క్లబ్ కు జనరల్ సెక్రటరీగా విజయ్ కుమార్ తనవంతు సేవలు అందించారు. వారసత్వంగా వచ్చిన విలువలు కాపాడుతూ, పెద్దలకు గౌరవ ప్రదం ఆపాదించేలా రామిని విజయ్ కుమార్ కూడా పలు బాధ్యతలు విజయవంతంగా నిర్వర్తించారు.



### అట్టహాసంగా షష్టి పూర్తి..

రామిని మృత్యుంజయ లింగం షష్టిపూర్తి మహోత్సవం 1988లో అట్టహాసంగా నిర్వహించారు. శ్రీదుర్గేశ్వరాలయంలో నిర్వహించిన వేడుకకు అప్పటి వైశ్య సంఘం అగ్రనేత, మాజీ మంత్రి రోశయ్య ముఖ్య అతిథిగా హాజరై మృత్యుంజయ లింగం సేవలను కొనియాడారు. ఈ వేడుకకు వైశ్య సంఘం నేతలంతా తరలి వచ్చారు.








# చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా

## ఎస్పీ శరత్ చంద్ర పవార్



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** టౌన్ పోలీస్ స్టేషన్ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా పోలీసు అధికారులతో ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా పోలీసు అధికారులందరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం పెండింగ్ లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విజిబుల్ పోలీసింగ్ ద్వారా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే విధంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తుల పట్ల కఠినంగా వ్యవహరించాలని సూచించారు. గంజాయి రవాణా, మట్కా, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. వ్యవస్థీకృత నేరాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ముందస్తుగా వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్స్ ఆవశ్యకత గురించి జిల్లా వ్యాప్తంగా అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలియజేశారు. స్థానికంగా పోలీస్ అధికారులు తమ తమ పోలీస్ స్టేషన్ల పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని నిరంతరం సందర్శిస్తూ ఉండాలని, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింతగా పెంచాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ చెన్నయ్య, తొర్రూరు డీఎస్పీ వెంకటేశ్వర బాబు, సీసీఎస్ డీఎస్పీ మోహన్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరకాలలో బీజేపీ జెండా ఎగరాలి



**వరంగల్ వాయిస్, పరకాల :** ఎమ్మెల్యే ప్రవాస యోజన కార్యక్రమంలో భాగంగా గురువారం దామెర మండలం లాదెల్ల గ్రామంలో మొదట దామెర మండల ప్రజా ప్రతినిధులతో సమావేశం జరిగింది. అనంతరం మండల స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హుబ్లీ ధార్వాడ్ హుబ్లీ వెస్ట్ నియోజకవర్గం ఎమ్మెల్యే అరవింద్ బెల్లద పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్త పట్టుదలతో పనిచేసి రాబోయే ఎన్నికల్లో పరకాల నియోజకర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దామెర మండల పార్టీ కార్యాలయం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరకాల నియోజకవర్గం కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పెసర విజయచందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు కొండి జితేందర్ రెడ్డి, ఆర్పీ జయంతి లాల్, జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్ గౌడ్, గురజాల శ్రీరామ్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, అసెంబ్లీ కోకన్వీనర్ మాదారపు రతన్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల రాజ్ కుమార్, యువ మోర్చా జిల్లా కోశాధికారి సూరచందర్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు పెంచాలా జగన్, మండల ఉపాధ్యక్షులు మందటి శ్రీకాంత్, విసం రమణారెడ్డి, కొండి ప్రేమ్ కుమార్, బూత్ అధ్యక్షులు పిడుగు అనిల్, మాందాటి ప్రశాంత్, రమేష్, పృథ్వీరాజ్, దండు పద్మ, కొలనుపాక సుధాకర్, గొడిశాల సాంబరాజు, నాగరాజు, కాశెట్టి ప్రశాంత్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రయాన్-3 సక్సెస్ సంబరాలు



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** చంద్రుని దక్షిణ ధ్రువంపై విక్రమ్ ల్యాండర్ ను, ప్రజ్ఞాన్ రోవర్ ను విజయవంతంగా ల్యాండ్ చేసినందుకు ఇస్రో శాస్త్రవేత్తల బృందానికి అభినందనలు తెలియజేస్తూ, భారతమాతకు జయ జయ నినాదాలతో ఆశాజ్యోతి మండల సమైక్యలో సమైక్య అధ్యక్షురాలు కర్ధూరి హైమ అధ్యక్షతన గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కస్తూర్బా పాఠశాల విద్యార్థులతో కలిసి మహిళలు సంబరాలు చేసుకున్నారు. మండల ప్రాజెక్టు మేనేజర్ ముక్కెర ఈశ్వర్, మండల సమైక్య ప్రతినిధులు, సీసీలు, గ్రామ సంఘం వివోఏలు, కస్తూర్బా విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ ఆవరణలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీఐ హతిరం నాయక్ అన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించారు. పోలీసు స్టేషన్ లోని చెత్తను, పిచ్చి మొక్కలను, పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి తొలగించారు. అనంతరం వారు వారు మాట్లాడుతూ ప్రతి రోజు పరిసరాల్లో ఉన్న మొక్కలను సంరక్షించుకోవాలని అన్నారు. ఎప్పుడికప్పుడు దోమల మందు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అలా చేయడం వలన రోగాలు దరిచేరవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తోట మహేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లు జన్ను స్వామి, ఇస్తారి, జంపయ్య, ఎల్లయ్య, స్వామి, కానిస్టేబుల్ క్రాంతి, జ్ఞానేశ్వర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులను, బీసీలను మోసం చేస్తున్న సర్కార్

## మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**వరంగల్ వాయిస్, చెన్నారావుపేట :** ఎస్సీ, బీసీలను రుణాల పేరుతో బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకులు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు చెన్నారావుపేట-నెక్కొండ ప్రధాన రహదారి పక్కన చెన్నారావుపేట మండలంలో జరిగిన దళిత బంధు, బీసీ కులవృత్తి దారుల రుణాల ఎంపికలో జరిగిన అవకతవకలపై జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జల్లి గ్రామానికి చెందిన తొ గరు చెన్నారెడ్డి మూడు రోజుల దీక్ష కార్యక్రమాన్ని చేపట్టారు. రెండవ రోజైన గురువారం చేపట్టిన దీక్ష కార్యక్రమానికి రేవూరి ప్రకాష్ రెడ్డి సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితులకు, బీసీలకు న్యాయం చేకూరాలని కోరుతూ దీక్ష కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమని అన్నారు. సీఎం కేసీఆర్ ప్రజలను మరోసారి మోసం చేయడానికి కొత్త కొత్త స్కీముల పేరిట ముందుకు వస్తున్నారన్నారు. దళిత బంధు, బీసీ కుల వృత్తిదారులకు రుణాలు అంటూ గ్రామాల్లోని ప్రజలను మభ్యపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దళిత బందు కింద మంజూరైన రూ.10లక్షలను ఐదుగురు సభ్యులతో, బీసీ కుల వృత్తిదారుల కింద మంజూరైన రూ.1లక్ష ముగ్గురు సభ్యులతో కలిసి పంచుకోవాలని గ్రామాల్లోని లబ్ధిదారులను ప్రలోభ పెడుతున్నారన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి పూర్తిస్థాయిలో విచారణ జరిపి అసలైన నిరుపేద లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ ఆధ్వర్యంలో నర్సంపేట నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో దళిత బంధు, బీసీ రుణాలపై దీక్ష కార్యక్రమాన్ని త్వరలో నిర్వహిస్తామన్నారు. అలాగే ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మాజీ సైనికుడు చింతకింది శివకృష్ణ పాల్గొని దీక్షకు సంఘీభావం తెలిపి దీక్షలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నరసింహ రాములు, నర్సంపేట అధికార ప్రతినిధి చిలువేరు రజిని భారతి, జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, శక్తి కేంద్ర ఇంచార్జి చింతం విజయ రాణి, పోతులూరి రాజు, కొండ్లె లక్ష్మీ నరసయ్య, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి గోపాల్, సుధాకర్, మహమ్మద్ సుభాన్, మంద శంకర్, వంగపండ్ల చిన్నరాజు, నూనె స్వామి, రాధారపు వీరస్వామి, ఆకుల పెల్లి అజయ్, యాట శరత్, కాట సమ్మయ్య, ఆంగోతు శ్రీ పాల్, చాగంటి రమేష్, ఓరుగంటి అనిల్, చెట్టబోయిన అచ్చాలు, తదితరులు పాల్గొన్నారు.

## 31 నుంచి ఎన్ హెచ్ఎం ఉద్యోగుల సమ్మె



**వరగల్ వాయిస్, వరంగల్ :** ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఈ నెల 31 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్న సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రెసిడెంట్ కందిక చెన్నకేశవలు, ఎన్ హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నాలు గురువారం డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ హెచ్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామా రాజేష్ ఖన్నా మాట్లాడుతూ ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరుతూ ఈ నెల 31వ నుంచి నిరవధిక సమ్మె కలెక్టర్ ఆఫీస్ ముందు ఉంటుందన్నారు. ఎన్ హెచ్ఎం ఉద్యోగులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఎన్ హెచ్ఎం స్కీంలో గత 23 సంవత్సరాల నుంచి పనిచేస్తున్న ఉద్యోగులందరిని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెన్నకేశవులు మాట్లాడుతూ ఎన్ హెచ్ఎం స్కీంలో పనిచేస్తున్న ఉద్యోగులందరిని 100 శాతం గ్రాస్ శాలరీ ఇవ్వాలన్నారు. ఎన్ హెచ్ఎం స్కీం ఉద్యోగులు అందరికి హెల్త్ కార్డ్స్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ఎం ఏఓ అర్చన , విపిన్, సంజు, డీఈఐసీ మేనేజర్ అనిల్, ఏ.విజయ్ నాయక్, వరంగల్ జిల్లా ఏఐటీయూసీ సహాయ కార్యదర్శి గోవర్ధన చారి పాల్గొన్నారు.

## బీజేపీ నేతల అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

### జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర పర్యాటక శాఖ, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 9సంవత్సరాలుగా తెలంగాణ ప్రజలకు వాగ్దానం చేసిన పథకాలను అమలు చేయాలని తెలంగాణలోని 119 నియోజకవర్గాల ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి పిలుపు మేరకు పరాకల నియోజకవర్గమైన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి క్యాంప్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ కార్యకర్తలను బీఆర్ఎస్ నాయకులు దాడి చేయడాన్ని ఖండిస్తూ నిరసనగా పరకాల పట్టణానికి బంధు ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం ఉదయం 5గంటలకు ప్రీవియంట్ అరెస్టు చేసి గీసిగొండ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ అరెస్టును ఉద్దేశించి బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో బలపడుతుంటే సహించక దాడులు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు ఓటు అనే ఆయుధంతో మీకు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని, అక్రమ అరెస్టులు, జైలకు వెళ్లడం బీజేపీకి కొత్త కాదని, బీఆర్ఎస్ ప్రభుత్ పై నిప్పులు చెరిగారు. అరెస్టు అయిన వారిలో బీజేపీ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు రాదారపు శివకుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న, పరకాల నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, బీజేవైఎం మాజీ జిల్లా అధ్యక్షుడు కైరిక రవికుమార్ ఉన్నారు.

## జాతీయ చేనేత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడిగా ఎం. రాజకుమారస్వామి



**వరంగల్ వాయిస్, ధర్మసాగర్ :** మండలంలోని తాటికాయల గ్రామానికి చెందిన మామిడాల రాజకుమార స్వామి నేత జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా నియామకమయ్యారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మాడా రాజా నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షుడు రాజకుమారస్వామి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని ఆయన తెలిపారు. చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ పద్మశాలి కులస్తులను సంఘటితం చేస్తానని తెలిపారు. త్వరలో గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వాలు చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో అన్నిపార్టీలు పద్మశాలి కులస్తులకు అవకాశం కల్పించాలని ఆయన విజ్ఞప్తిచేశారు. తన నియమానికి సహకరించిన జాతీయ రాష్ట్ర కమిటీ నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# బీజేపీ ముట్టడి ఉద్రిక్తం

**రాళ్లు రువ్వుకున్న బీఆర్ఎస్, బీజేపీ నాయకులు**

**బీజేపీ నాయకులకు తీవ్ర గాయాలు**

**నా హత్యకు కుట్ర : బీజేపీ నేత రాకేశ్ రెడ్డి**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. హనుమకొండలోని వరంగల్ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ క్యాంప్ ఆఫీస్ ముట్టడిలో భాగంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి, బీజేపీ కార్యకర్తలు పెద్ద యెత్తున అక్కడికి చేరుకొని అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూం లు ఇవ్వాలని నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు వినయ్ భాస్కర్ అనుచరులు జెండాలు తొడిగిన కర్రలు, రాళ్లతో బీజేపీ కార్యకర్తలు, రాకేష్ రెడ్డి అనుచరులపై దాడులు చేశారు. ఈ దాడిలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ సొమ్మసిల్లి పడిపోయింది. పరస్పర దాడుల్లో బీజేపీ కార్యకర్తలు శ్రావణ్ యాదవ్, రాజేష్, గణేష్, నాగరాజు ల తలలు పగిలి తీవ్ర రక్త స్రావం అయింది. రాకేష్ రెడ్డి నే టార్గెట్ గా వినయ్ భాస్కర్ అనుచరులు రాళ్లు రువ్వగా వేగంగా వచ్చి రాయి త్రుటిలో తప్పింది. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నేడు మా నాయకుల, కార్యకర్తల రక్తం కళ్ల చూశాడు. మీ అంతు చూస్తామని, ఈ ముట్టడి నిన్ను, నీ అధికార మదాన్ని మట్టు బెట్టడానికే అని హెచ్చరించారు. నా పై హత్యకు కుట్ర చేశాడని, పోలీసులు ప్రేక్షక పాత్ర వహించారని ఆరోపించారు. వందల మంది గూండాలను తన ఇంటి చుట్టూ పెట్టుకొని, మాపై రాళ్లు రువ్వారని మండిపడ్డారు. ఎవరికి ఏ బాషలో సమాధానం చెప్పాలో అలాగే చెప్తామన్నారు. వినయ్ భాస్కర్ గతంలో అన్నట్టే తన రౌడీ రాజకీయం మొదలు పెట్టారని ఫైరయ్యారు. మేం ఉన్నదే ఆ రౌడీ రాజకీయాలను రూపు మాపడానికి, మా కార్యకర్తల రక్తం చూసిన మీకు వడ్డీతో సహా చెల్లిస్తామన్నారు. మా నాయకులు శ్రావణ్ యాదవ్, రాజేష్, నాగరాజు, గణేష్, శివ ల తలలు పగలకొట్టారు, తీవ్ర గాయాలయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అధికారిక రౌడీలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మా పోరాటం పేద ప్రజల కోసం, ఈ పోరాటంలో మేం చావడానికైనా సిద్ధమన్నారు. ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ నీ ఉడుత ఊపులకు భయపడమని హెచ్చరించారు.











# కవులు, కళాకారులకు ప్రముఖ స్థానం

**ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్**

**కుడా చైర్మన్, కలెక్టర్, కమిషనర్‌తో కలిసి జైన్ టెంపుల్, సరిగమ పార్కు పరిశీలన**

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణలో కవులు, కళాకారులకు ప్రముఖ స్థానం ఉందని, మరీ ముఖ్యంగా ఓరుగల్లు కళలకు కేంద్రమని ప్రభుత్వ చీఫ్ విప్, పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, కలెక్టర్ సిక్తా పట్నాయక్, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాతో కలిసి గురువారం పద్మాక్షి దేవాలయం సమీపంలోని జైన్ టెంపుల్, సరిగమ పార్కును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ..తెలంగాణ ఉద్యమంలో కవులు, కళాకారులు కీలక భూమిక పోషించారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కు కవులన్నా, కళాకారులన్నా అమితమైన గౌరవం అని గుర్తు చేశారు. కళాకారుల కోసం నియోజకవర్గ పరిధిలో రూ.75 కోట్లతో చేపట్టిన కాళోజీ కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. నగర ప్రజలకు ఉల్లాసాన్ని కల్పించేందుకు ఇప్పిటికే భద్రకాళీ బండ్, పబ్లిక్ గార్డెన్, డివిజన్లలో పార్కులు ఏర్పాటు చేశామన్నారు. కుడా, మున్సిపాలిటీ ఆధ్వర్యంలో సరిగమ పార్కులో మౌలిక వసతులు కల్పించి, కళాకారులకే నిర్వహణ బాధ్యతలను అప్పగిస్తామన్నారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.




### అభాగ్యులకు అండగా..

అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి కేసీఆర్ నిలుస్తున్నారని ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. హనుమకొండ కలెక్టరేట్ లో దివ్యాంగులకు పెంచిన పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దివ్యాంగులకు ఆనాడు రూ.500 పింఛన్ ఇస్తే, నేడు కేసీఆర్ రూ.4,016 ఇస్తున్నారన్నారు. ఈ సందర్భంగా దివ్యాంగులతో కలిసి వినయ్ బాస్కర్ భోజనం చేశారు. దివ్యాంగులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.




### 31 డివిజన్‌లో పర్యటన..

నగరంలోని 31వ డివిజన్ పద్మాక్షి రోడ్, మారుతి కాలనీ, వికాస్ కాలేజ్ హాస్టల్, న్యూ శాయంపేట బస్టాండ్ సర్కిల్ లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, కూడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ రిజ్వాన్ భాషా, స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజుతో కలిసి ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ పర్యటించారు. భారీ వర్షాల కారణంగా జూ పార్కులోని మొసళ్ల బయటికి వస్తున్నాయని, ఫారెస్ట్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడంలేదని కార్పొరేటర్ అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలి

**విద్యుత్ భవన్ ఎదుట ధర్నా**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రామాల్లో కరెంట్ బిల్లులు వసూలు చేస్తున్న విద్యుత్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హనుమకొండ నక్కలగుట్టలోని విద్యుత్ భవన్ ఎదుట గురువారం సీఐటీయూ అధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా కనీస వేతనం చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఏజెన్సీ ద్వారా కమిషన్ పద్దతిలో కాకుండా ప్రభుత్వమే నేరుగా వేతనం చెల్లించాలని, జీవో11 ప్రకారం కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ మ్యాన్డ్ కార్మికులను అర్టిజన్లుగా గుర్తించాలని, కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని, జేఎల్ ఎం నోటిఫికేషన్ లో అన్ మ్యాన్డ్ కార్మికులకు వేయిటేజ్, విధినిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలను ప్రాధాన్యం కల్పించాలని కోరారు.

# ఇద్దరు కబ్జారాయుళ్లపై పీడీయాక్ట్



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కబ్జారాయుళ్ళ ఆగడాలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. అందులో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ఇద్దరిపై గురువారం పీడీయాక్ట్ నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. ఏనుమాములలో నివాసం ఉంటున్న జన్ను అనిల్ తో పాటు, గీసుగొండ మండలం కీర్తినగర్ ప్రాంతానికి చెందిన పోలెపాక విజయ్ పై పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు పీడీ యాక్ట్ పెట్టారు. అయితే పోలెపాక విజయ్ ప్రస్తుతం హనుమకొండ జిల్లా పరిధిలోని కుమారపల్లిలో నివాసం ఉంటున్నారు. కాగా ఇంతేజార్ గంజ్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాస్, మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ సురేష్ హైదరాబాద్ లోని చర్లపల్లి కారాగారంలో జైలర్ సమక్షంలో పోలీస్ కమిషనర్ జారీచేసిన పీడీ యాక్ట్ ఉత్తర్వులను అందజేశారు. జన్ను అనిల్, పోలెపాక విజయ్ గత కొంత కాలంగా ఖాళీ స్థలాలపై కన్నేసి తప్పుడు ధృవపత్రాలను సృష్టించి వాటి ద్వారా నిజమైన స్థల యజమానులను బెదిరిస్తూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని పోలీసులు పేర్కొన్నారు. జన్ను అనిల్ పై ఇంతేజార్ గంజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు కేసులు, పోలెపాక విజయ్ పై మీల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు కేసులున్నాయి.

## సెప్టెంబర్ 7న హైదరాబాద్‌లో

# మిలియన్ మార్చ్‌ను తలపించేలా ఉద్యమం

**బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షుడు లక్ష్మణ్**

**వరంగల్ వాయిస్, హనునకొండ :** కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మిలియన్ మార్చ్ ను తలపించేలా సెప్టెంబర్ 7న చలో హైదరాబాద్ నిర్వహించనున్నట్లు బీజేపీ ఎంపి, జాతీయ ఓబీసీ మోర్చ అధ్యక్షుడు లక్ష్మణ్ ప్రకటించారు. ప్రజల సమస్యలను పరిష్కరించమని అడిగితే దాడులు చేస్తారా అంటూ ప్రశ్నించారు. హంటర్ రోడ్డులోని వేద బంకెట్ హాల్ లో బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో లక్ష్మన్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారమే లక్షంగా బీజేపీ దశల వారిగా ఉద్యమం చేస్తోందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అరాచక పాలన కొనసాగిస్తోందన్నారు. పోలీసులు విధులను మరిచి అధికార పార్టీకి చెందిన గులాబీ గుండాలకు అండగా నిలుస్తున్నారని విమర్శించారు. సచివాలయం, ప్రగతి భవన్, క్యాంపు కార్యాలయం పూర్తి చేసుకున్న కేసీఆర్ పేదలకు ఇళ్ళు మాత్రం పూర్తి చేయకపోగా అడిగిన వారిపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. మహిళల రిజర్వేషన్ పై ఎమ్మెల్సీ కవిత ఢిల్లీలో ధర్నా చేస్తూ ఇక్కడ మాత్రం ఏడుగురికే టికెట్లు ఇచ్చి మహిళలను అవమాన పర్చారని దుయ్యబట్టారు. బీజేపీ శ్రేణులపై దాడులు చేసిన వారిపై కేసుల పెట్టాలని డిమాండ్ చేశారు.






### 21మందిపై కేసు..

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఏనుగుల రాకేష్ రెడ్డి సహా 21 మందిపై పోలీసులు కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించేందుకు రంగం సిద్ధం చేసినట్లు బీజేపీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముట్టడిలో ఉద్రిక్తత చోటు చేసుకున్న నేపథ్యంలో బీజేపీ నాయకులపై కేసులు పెట్టినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మెడికల్ పరీక్షల కోసం తరలిచిన పోలీసులు ఏ క్షణానైనా వారిని న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చేందుకు సిద్దపడుతున్నట్లు సమాచారం.

# బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కంటోన్మెంట్ శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్**



**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పార్టీ నేతలు, కార్యకర్తలు పనిచేయాలని ఉత్తర ప్రదేశ్ బరేలి కంటోన్మెంట్ శాసనసభ్యులు సంజీవ్ అగర్వాల్ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ప్రభాస్ లో భాగంగా బీజేపీ తూర్పు నియోజకవర్గం పరిధిలోని 24, 25, 26, 27 డివిజన్ లకు సంబంధించిన సమావేశం 24వ డివిజన్ అధ్యక్షుడు జె.నందకిషోర్ సా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు వన్నాల శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ సా, ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, తూర్పు నియోజకవర్గ కన్వీనర్ పొట్టి శ్రీనివాస్ గుప్తా, జిల్లా ప్రధాన కార్యదర్శి బకం హరి శంకర్, పన్నాల వెంకటరమణ, ఉపాధ్యక్షులు కాసు శిల్ప, కనుకుంట్ల రంజిత్, కార్యదర్శులు సుమన్ కత్రి, గడల కుమార్, ముందత్రతి వెంకటేశ్వర్లు, డివిజన్ పదాధికారులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DIST DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com